క్లుప్తంగా

కంది నష్టపరిహారం అంచనా

మర్రిపూడి: మండలంలో ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగుచేసిన కంది పంట ఎకరానికి 38 కిలోల, 37 గ్రాములు దిగుబడి వచ్చిందని వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్ శనివారం తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో కంది పంటపై 12 పంటకోత ప్రయోగాలు చేశామన్నారు. ఈ పంట ప్రయోగాల్లో ఒక్కోక్క ప్రయోగానికి 0.090 కేజీల నుంచి 2.250 కేజీలు వరకు దిగుబడి వచ్చిందన్నారు. సరాసరి ఎకరాలకు 38.37 కేజీలు దిగుబడి వచ్చినట్లు పేర్కొన్నారు. మాండూస్ తుఫాన్, తెగుళ్ల, తదితర ప్రకృతి విపత్తు వల్ల సంభవించిన కంది పంట నష్టాన్ని అధికారులు అంచనావేసి జాబితాను ఇన్సూరెన్స్ కంపెనీలకు, ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలించక కంది పంట దిగుబడి తగ్గిపోయిందన్నారు. ఫీల్డ్ సూపర్‌వైజర్ ఎల్. సుధాకర్, రైతు భరోసా వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.8,45,510

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.8,45,510 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాస రావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.22,600, తలనీలాలు రూ.29,250, ప్రత్యేక దర్శనం రూ.1,78,700, లడ్డుప్రసాదాలు రూ.1,96,040, అన్నదానం రూ.3,25,519, రూమ్‌అద్దెలు రూ.32,670 వచ్చినట్లు పేర్కొన్నారు.

55 మందికి వైద్య పరీక్షలు

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల కార్యక్రమంలో భాగంగా శనివారం కొండారెడ్డిపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో 56 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రతాపరెడ్డి, వైద్య సిబ్బంది, 104 వాహన వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

గుడ్లూరు: వాతావరణంలో వస్తున్న మార్పులు కారణంగా సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి మారుతీ రావు అన్నారు. మండలంలోని జానంపేటలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. ప్రస్తుతం జర్వం, దగ్గు, జలుబు లక్షణాలు కనిపిస్తున్నాయని, సకాలంలో వైద్య శాలకు వచ్చి మందులు వాడుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాచి చల్లార్చిన వేడినీటి తాగాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాల, సచివాలయ ఆరోగ్య క్లినిక్‌ల వద్ద మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.

ఈ క్రాపు నమోదు తప్పనిసరి


మాట్లాడుతున్న ఏఓ

హనుమంతునిపాడు: రబీలో సాగు చేసిన పంటలకు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించాలని ఏఓ ఎం. గోపీక్రిష్ణ అన్నారు. స్థానిక ఆర్‌బీకేలో రైతులతో సమీక్ష నిర్వహించారు. రబీలోసాగు చేసిన పంటలను అడిగి తెలుసుకున్నారు. సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ తప్పని సరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ క్రాప్ వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. గ్రామ సర్పంచ్ కత్తి రాజారావు, వైఎస్సార్ పార్టీ మండల కన్వీనర్, సింగిల్ విండో అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసరెడ్డిలు, వీపీఏఓ షేక్ కలిక్ రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోను తనిఖీ చేసిన డీపీటీఓ

కనిగిరి రూరల్: కనిగిరి ఆర్టీసీ డిపోను జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి సుధాకర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. డిపోలో ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలు, ఆదాయ వనరులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డీపీటీఓ సుధాకర్ మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని, బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు నగదు రహిత సేవలపై చైతన్య కల్పించాలని తెలిపారు. అనంతరం పామూరులోని బస్టాండ్‌ను సందర్శించారు. కార్గో సేవలు, తదితర అంశాల గురించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యాలయ అసిస్టెంట్ మేనేజర్ చిన్నయ్య సూరి, కనిగిరి డిపో అసిస్టెంట్ మేనేజర్లు ఎవీ రమణమ్మ, షాజహాన్, రాణి తదితరులు పాల్గొన్నారు.


కనిగిరి డిపోలో అధికారులతో మాట్లాడుతున్న డీపీటీఓ

ప్రగతి పథంలో రెండేళ్ల పురపాలన

- ముస్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్
- ఎమ్మెల్యే బుర్రా సహకారంతో త్వరలో ఇంటింటికీ సాగర్ నల్లా అందిస్తాం


కేకను కట్ చేస్తున్న చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు

కనిగిరి రూరల్: ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆశీస్సులతో రెండేళ్ల కనిగిరి మున్సిపల్ పాలన ప్రగతి పథంలో సాగినట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషితో పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.130 కోట్లతో సమగ్ర మంచినీటి పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేసి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. ఈ పథకంతో త్వరలో పట్టణంలో ఇంటింటికీ సాగర్ నల్లా అందిచనున్నట్లు చెప్పారు. మున్సిపల్ నిధులు సుమారు రూ.6 కోట్లతో పట్టణంలోని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. రూ.85కోట్లతో కనిగిరిలో మురుగునీటి శుద్ధి చేసే ప్లాంట్ నిర్మాణం పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా పట్టణ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలకు, రాజకీయాల కతీతంగా అర్హతే ప్రమాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేస్తున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో తిరిగి కనిగిరి కొండపై వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను ఎమ్మెల్యేను గెలిపించుకుని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్యరావు, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, కౌన్సిలర్ టి.సుజాత, జేసీఎస్ టౌన్ కన్వీనర్, కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు దేవకి సత్యావతి, పసుపులేటి దీప, సయ్యద్ రిజ్వాన ఖాలక్, దేవరాజ్, శ్రీరాం సతీష్, దాసరి మురళీ, తిరుపతయ్య, పులి శ్రీనివాసులరెడ్డి, పెన్నా ఏడుకొండలు, కోఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, ఖాజామొహిద్దీన్, చింతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గానికి సన్మానం

మున్సిపల్ పాలన రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా లక వర్గాన్ని పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రాఘవరెడ్డి, మాజీ ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, మాజీ వార్డు సభ్యులు సయ్యద్ నాయబ్‌రసూల్, విజేత కళాశాల కరస్పాండెంట్ అరుణోధర్, పార్టీ, యూత్ నాయకులు హన్ను, బన్ను, మున్నా, సమద్, హరి, గ్యాస్ సందాని, బాషా, హరేరాం సుబ్బారావు పాల్గొన్నారు.

జొన్న రైతుకు అకాల నష్టం

- 350 ఎకరాల్లో దెబ్బతిన్న జొన్న


దెబ్బతిన్న జొన్న పైరును పరిశీలిస్తున్న ఏఓ

పామూరు: అకాల వర్షాలు జొన్న రైతులకు నష్టాలు మిగిల్చింది. మండలంలోని చింతలపాలెం ఆర్బీకే పరిధిలో సుమారు 200 మంది రైతులు 350 నుంచి 425 ఎకరాల్లో పచ్చజొన్న సాగుచేశారు. గురువారం అర్ధరాత్రి, శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి నానిన జొన్నపైరు వీచిన మోస్తారు గాలులకు నేల కొరిగింది. జల్లులు జల్లుగా పడుతుండటంతో కంకులకు ఉన్న జొన్నలు రంగుమారుతూ ఉండగా మరికొన్ని బూజుపడుతున్నాయి. దెబ్బతిన్న జొన్న పైర్లను శనివారం ఏఓ కంచం రాధ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జొన్న కోతదశలో ఉన్నందున వర్షానికి నాని రంగుమారుతుందని, అక్కడడక్కడ కంకులు బూజు పడుతున్నాయన్నారు. ఇప్పటికే సుమారు 100 ఎకరాల్లో జొన్నపంట కోసి ఓదెలు పెట్టిఉన్నారన్నారు. మరో రెండు రోజుల ఇలాగే వర్షం కురిస్తే జొన్న పూర్తిగా దెబ్బతినే అవకాశముందన్నారు. పంటలను వీలైనంత వరకు రక్షించుకునేందుకు రైతులకు ఏఓ పలుసూచనలు చేశారు. వీఏఏ గంజి రమ్య రైతులు కేతు ఎస్.వి.బ్రహ్మరెడ్డి, ఒనిపెంట సింహాద్రి పలువురు ఉన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు అందించండి


కొత్తపాలెంలో ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ సుజన

పొన్నలూరు: గ్రామాల్లో అర్హులైన పిల్లలందరికీ నూరు శాతం వ్యాధి నిరోధక టీకాలు అందించాలని కనిగిరి డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజన పేర్కొన్నారు. మండలంలోని కొత్తపాలెం, కె. అగ్రహారం ఆరోగ్య ఉప కేంద్రాలను శనివారం ఆమె సందర్శించి ఆరోగ్య సేవలను పరిశీలించి, చిన్నారులు, గర్భిణులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. డాక్టర్ సుజన మాట్లాడుతూ మండలంలోని 19 ఏళ్ల లోపు చిన్నారులు, గర్భిణులు 6604 మందికి ఆల్‌బెండజోల్ మాత్రలు అందజేశామన్నారు. అల్‌బెండజోల్ మాత్రలు మింగటం వలన చిన్నారులు, మహిళల్లో ఉన్న రక్తహీనత సమస్యను నివారించవచ్చన్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల ఆరోగ్య సేవలను సక్రమంగా అందించాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచాలన్నారు.

క్లస్టర్ల స్థాయిలో సమస్యల పరిష్కారం


టంగుటూరులో కాఫీ విత్ గృహసారథితో ఇన్‌చార్జి వరికూటి ఆశోక్‌బాబు

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నియమించిన గృహసారధులతో క్లస్టర్ల స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. టంగుటూరు మేజర్ పంచాయతీ పరిధిలోని వాణీ నగర్ గృహసారధి నివాసంలో కాఫీ విత్ గృహసారధి కార్యక్రమం శనివారం నిర్వహించారు. గృహసారధి నివాసాన్ని సందర్శించి, వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి నాయకులంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వాణినగర్ లోని ముస్లిం మైనారిటీ బజారులో ప్రజలు వరికూటికి తమ వినతులు విన్నవించుకున్నారు. సీనియర్ నాయకులు బీసీడి ఉదయకుమార్, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకట స్వామి, శివాలయం ట్రస్టు బోర్డు చైర్మన్ గొల్లపూడి సునీత, కొండపి ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ, ఎంపీటీసీ ప్రభుదాసు, బొడ్డు రవీంద్ర, రావి వెంకటేశ్వర్లు, తన్నీరు చిన్నవీరనారాయణ, శ్రీనివాస్, పసుపులేటి రమేష్, ఆర్యవైశ్య నాయకులు పేరూరి కమలాకర్, మౌలాలి, చక్కా రాజేశ్వరరావు, బిళ్ళా అనీల్, మస్తాన్ పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట

పామూరు: మండలంలోని ఇనిమెర్లలో గ్రామ దేవత పోలేరమ్మ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం శనివారం అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గణపతిహోమం, వాస్తుపూజ, గర్తరిపూజ నిర్వహించారు. అనంతరం పోలేరమ్మ విగ్రహప్రతిష్ఠ చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, పారిశ్రామికవేత్త సిద్ధమూర్తి నారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌కు శంకుస్థాపన


మల్లవరప్పాడులో ఐటీసీ వాటర్ ప్లాంట్ శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ కొటేశ్వరమ్మ

టంగుటూరు: మండలంలోని మల్లవరప్పాడులో ఐటీసీ వాటర్ ప్లాంట్ ఐటీసీ వారు, ఎంపీపీ నిధులతో బోర్‌ను ఎంపీపీ పటాపంజుల కొటేశ్వరమ్మ శనివారం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ వల్ల మంచీ నీటి సమస్యకు పరిష్కారం దొరికిందన్నారు. తుమ్మా మస్తాన్, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు గౌతకట్ల వెంకీ, వైస్ సర్పంచ్ రామారావు, దావులూరి సునీల్, వడ్డివోలు వెంకటేశ్వర్లు, పాతూరి హరికృష్ణ, మట్టి వెంకట్రావు, పటాపంజుల చిరంజీవి, పొగర్తి గోపి, తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత తాగునీటిని అందించాలి



మాట్లాడుతున్న సినియర్ సివిల్ జడ్జి విజయబాబు

కందుకూరు అర్బన్: పట్టణ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాలని కందుకూరు సీనియర్ సివిల్‌జడ్జి ఎస్. విజయబాబు పేర్కొన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మండల న్యాయ సేవ సమితి చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్. విజయబాబు ఆధ్వర్యంలో వరల్డ్ వాటర్ డై పై అవగాహన కార్యక్రమం కమిషనర్ ఎస్. మనోహర్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకుండా ఇంటి ఆవరణంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని నీటిని పరిరక్షించుకోవాలన్నారు. ఎక్కడా కూడా తాగునీటి పైపులైన్‌లో డ్రైనేజీ వాటర్ కలవకుండా ప్రతిరోజు క్లోరిన్ టెస్ట్ చేయడం, నీటిని పరీక్షలు చేయడం ద్వారా ప్రజలకు సురక్షిత నీటిని అందించవచ్చన్నారు. అనంతరం విజయబాబును కమిషనర్ సత్కరించారు. కార్యక్రమంలో ఏజీపీ హరికోటేశ్వరరావు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పవన్‌కుమార్, అడ్వకేట్ రమేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరాపై ఇంటింటి ప్రచారం


వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులకు వివరాలు తెలియజేస్తున్న సిబ్బంది

హనుమంతునిపాడు: వైఎస్సార్ ఆసరా పథకంపై వెలుగు అధికారులు, డ్వాక్రా సంఘాల వీఓలు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రెడ్డెం వారిపల్లి, వెంగపల్లి, తిమ్మారెడ్డిపల్లి, నల్లగండ్ల, హనుమంతునిపాడు గ్రామాల్లో ప్రచారం చేశారు. వైఎస్సార్ ఆసరా మూడో విడత గురించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం చేసి పథకాల జాబితా అందజేశారు. వెలుగు సీసీలు షేక్ జిలానీ, వీఓలు పాల్గొన్నారు.

సీఎస్‌పురం: పొదుపు గ్రూపుల మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన వరం వైఎస్సార్ ఆసరా పథకమని వీఓఏ పాలకొల్లు గోపమ్మ అన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడత లబ్దిదారుల వివరాలను ప్రభుత్వం విడుదల చేసింది. మండలంలో 643 పొదుపు గ్రూపులు ఉండగా మూడో విడతలో రూ.5.64 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసినట్లు ఏపీఎం విద్యాసాగర్ తెలిపారు.

యోగానందుని మెట్ల నిర్మాణానికి శంకుస్థాపన


సింగరాయకొండ-మెట్ల దారికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న దాత ఆమంచి రాజేంద్ర

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాతసింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరశింహస్వామి దేవస్థానంలోని యోగా నంద లక్ష్మీనరశింహస్వామి ఆలయానికి తూర్పు వైపు మెట్ల దారి నిర్మాణానికి శనివారం ఉదయం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్న కుమారుడు, ప్రముఖ వ్యాపారవేత్త ఆమంచి రాజేంద్ర పాల్గొన్నారు. దాత రాజేంద్ర మాట్లాడుతూ నరశింహస్వామి మా కుటుంబానికి కులదైవమని ప్రతి శనివారం ఆలయానికి వస్తానని కోటి రూపాయల అంచనా వ్యయంతో మెట్ల దారి తో పాటు పార్కు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. రాజేంద్రను ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు సత్కరించి ఆశీర్వచనం చేశారు. ఆలయ చైర్మన్ పామర్తి మాధవరావు కృతజ్ఞతలు తెలిపారు. టీటీడీ ఆర్థిక సహకారంతో ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపానికి నిధులు మంజూరయ్యాయని అనుమతులు కూడా వచ్చాయని త్వరలో శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పి. కృష్ణవేణి, ట్రస్టు బోర్డు సభ్యులు రాజు కోటేశ్వరి, గోకరాజు పాపయ్య, మట్టా సుబ్బారావు, రాజు వెంకటేశ్వరరెడ్డి, పాలెపు మాధవరావు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్‌పై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ అనీల్‌కుమార్

వెలిగండ్ల: ఫ్లోరోసిస్ వ్యాధి రాకుండా విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ అనీల్‌కుమార్ అన్నారు. అగ్రహారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఫ్లోరోసిస్‌పై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనీల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ రెండుపూట్ల దంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షలు చేశారు. సీహెచ్‌ఓ కోటిలింగం, పాఠశాల హెచ్‌ఎం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సీఎస్‌పురం: స్వచ్ఛమైన నీటిని వినియోగించడం వల్ల ఫ్లోరోసిస్‌ను నివారించవచ్చని ఒంగోలుకు చెందిన ఫ్లోరోసిస్ వైద్యులు అనీల్‌కుమార్ అన్నారు. స్థానిక ఎస్టీ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫ్లోరోసిస్ కారణంగా పళ్లు గార పట్టడం, కాళ్ల చేతులు వంకర్లు పోవడం తదితర సమస్యలు వస్తాయని చెప్పారు. స్వచ్ఛమైన నీటిని తాగటం వల్ల మాత్రమే ఫ్లోరోసిస్ నివారణ సాధ్యమని చెప్పారు. సీహెచ్‌ఓ ఎం వెంగయ్య, ఏఎన్ఎంలు మాణిక్యమ్మ, అపర్ణ పాల్గొన్నారు.

అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

లింగసముద్రం: ఉపరితల ద్రోణి ప్రభావంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నందున పిడుగులు పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సుధాకర రావు సూచించారు. శనివారం మండలంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. పగటి పూట పొలాల్లో ఉండే రైతులు అప్రమత్తంగా ఉండాలని, వర్షం కురిసేటప్పుడు పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద వెళ్లకూడదన్నారు.

1027 పొగాకు బేళ్లు కొనుగోలు


టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు


కనిగిరిలో పొగాకు కొనుగోళ్లలో కంపెనీల ప్రతినిధులు

టంగుటూరు: వేలానికి నాణ్యమైన పొగాకు బేళ్లు తీసుకొనివచ్చి అధిక ధరలు పొందాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక వేలం కేంద్రం పరిధిలో శనివారం నిర్వహించిన వేలంలో 1027 పొగాకు బేళ్లు కొనుగోలయ్యాయి. ఎం. నిడమానూరు గ్రామానికి చేందిన రైతులు 1048 బేళ్ళను వేలాని తీసుకురాగా వాటిలో 1027 కొనుగోలు జరిగగా, వివిధ కారణాలతో 20 తిరస్కరించారు. గరిష్ట ధర రూ. 200, కనిష్ట ధర రూ. 170 పలకగా, సరాసరి రూ. 199. 34 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 12 మంది కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

212 పొగాకు బేళ్ల కొనుగోలు

కనిగిరి రూరల్: కనిగిరి పొగాకు వేలం కేంద్రంలో శనివారం 212 బేళ్లు కొనుగోలు చేసినట్లు కేంద్రం ఇన్‌చార్జి బి.కోటేశ్వరరావు తెలిపారు. ఇమ్మడి చెరువు క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులు 239 పొగాకు బేళ్లు వేలానికి తీసుకుని రాగా అందులో 212 బేళ్లు కొనుగోలు చేయగా, 27 బేళ్లు తిరస్కరణకు గురైనట్లు అధికారులు తెలిపారు. మొత్తం 8 కంపెనీల ప్రతినిధులు వేలం పాటలో పాల్గొన్నారు. కేజీ పొగాకు రూ.200 గరిష్ట ధర పలకగా కనిష్ట ధర రూ.190 పలికినట్లు వేలం నిర్వహణాధికారులు వెల్లడించారు.

పొగాకు చూర కొనుగోలుకు అనుమతి


పొగాకు వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి

కందుకూరు: రైతుల వద్ద ఉన్న పొగాకు చూర, ముక్కని కొనుగోలు చేసేందుకు పొగాకు బోర్డు అనుమతిచ్చిందని ఒకటో వేలం కేంద్రం నిర్వహణాధికారి చైన్‌రామ్‌మీనా శనివారం తెలిపారు. కావున రైతులు వేలం కేంద్రంలో మాత్రమే ఇటు వంటి లోగ్రేడ్ పొగాకు ఉత్పత్తులను అమ్ముకోవాలని, బయట వ్యాపారుల వద్ద అమ్ముకుని నష్టపోవద్దని రైతులకు సూచించారు. చూర, ముక్క వంటి లోగ్రేడ్ ఉత్పత్తులను కొనుగోలు చేసే తేదీలను బోర్డు త్వరలోనే ప్రకటిస్తుందని స్పష్టం చేశారు. అలాగే రైతులు అమ్మకానికి తెస్తున్న పొగాకు బేళ్లలో పొగాకు అన్య పదార్థాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు తమ పొగాకు మండెల్లో ఉన్న పొగాకును టార్పలిన్ పట్టల్లో కప్పి జాగ్రత్తలు పాటించాలన్నారు. శనివారం కేంద్రంలో 721 పొగాకు బేళ్లను అమ్మకానికి ఉంచగా 659 బేళ్లు వ్యాపారులు కొనుగోలు చేశారు. అత్యధిక ధర రూ.200, కనిష్ట ధర రూ.198.90 నమోదైంది. మరో 33 బేళ్లను తిరస్కరించినట్లు తెలిపారు. కందుకూరు-2 వేలం కేంద్రంలో 740 బేళ్లను అమ్మకానికి ఉంచగా 699 బేళ్లు అమ్ముడుపోయాయి. గరిష్ట ధర రూ.200, కనిష్ట ధర 180 పలికింది.

గేట్‌లో కరేడు విద్యార్థి ప్రతిభ


గేట్ లో ప్రతిభ చూపిన భార్గవి

ఉలవపాడు: గేట్‌లో కరేడు విద్యార్థి మంచి ప్రతిభచూపింది. గ్రామంలోని చైతన్య నగర్‌కు చెందిన పిన్ని భార్గవి గేట్ పరీక్షలో ఆల్‌ఇండియా స్థాయిలో 244వ ర్యాంకు సాధించింది. 2021లో పద్మావతి మహిళా యూనివర్సిటీ నుంచి బీటెక్ పాస్ అయింది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ప్రతిభ చూపిన ఈ విద్యార్థిని గ్రామస్తులు అభినందించారు.

ప్రమాద స్థలాల పరిశీలన


ప్రమాద ప్రదేశాలను పరిశీలిస్తున్న అధికారులు

కనిగిరి రూరల్: పట్టణ పరిధిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అధికారుల బృందం పరిశీలించారు. పట్టణంలోని కనిగిరి -పొదిలి, కనిగిరి -కందుకూరు, కనిగిరి- పామూరు రోడ్డులోని 5 ప్రదేశాలను గుర్తించారు. ఆయా ప్రదేశాల్లో గతంలో జరిగిన ప్రమాదాలు, వాటి నివారణ చర్యలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు సమగ్ర నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందచేయనున్నట్లు సీఐ బి.పాపారావు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌టీఏ రవికుమార్, ఎస్సై దాసరి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఆర్అండ్‌బీ ఏఈ ఫిరోజ్, ఎన్‌హెచ్ఐ (హైవే అథారిటీ అధికారులు), సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన గంధ మహోత్సవం


ప్రత్యేక విద్యుద్దీపాలంకరణలో దర్గా


ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

పామూరు: మండలంలోని గోపాలపురంలో హజరత్ సయ్యద్ కరిముల్లాషా ఖాదరీ 57వ ఉరుసు గంధ మహోత్సవం శనివారం ముగిసింది. గంధ మహోత్సవం సందర్భంగా హిందు, ముస్లిం పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. గంధ మహోత్సవం ముగింపు సందర్భంగా ముజావర్లు భక్తులకు గంధం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దర్గాను ప్రత్యేక విద్యుద్దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ప్రధాన గురువు షేక్.గౌస్, సయ్యద్ కరీముల్లా, హనీఫ్, సల్మా, మస్తాన్, దర్గా కమిటీ సభ్యులు, హిందూ, ముస్లింలు పాల్గొన్నారు.

20, 21 తేదీల్లో ఆధార్ కేంద్రాలు

హనుమంతునిపాడు: మండలంలో కొండారెడ్డిపల్లి, దాసరిపల్లి గ్రామాల్లో ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీఓ ఎం కృష్ణారావు తెలిపారు. 20న కొండారెడ్డిపల్లి, లింగంగుంట్ల సచివాలయాల్లో, 21నన దాసరిపల్లి, వేములపాడు సచివాలయాల్లో నిర్వహిస్తామన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.